శ్రీః అస్తు.

కపిలతీర్థ మాహాత్మ్యము

వచనకావ్యము.

ఇది,

శ్రీమద్భాగవత భవిష్యోత్తరవరాహాది పురాణంబులనుండి

చిత్పురవాసియగు

పరమాత్ముని రామస్వామయ్యచే

సంగ్రహించి వ్రాయఁబడి

శ్రీనికేతన ముద్రాక్షరశాలయందు

ముద్రితంబై ప్రకటింపఁబడినది.



చెన్నపురి.

దేవతాప్రార్థనం.

గ్రంథకర్తవిరచితపద్యములు.

(1) కం. శ్రీవిఘ్నేశుగజాననుఁ,
దేవేంద్రప్రముఖనిఖిలదేవస్తుత్యున్,
దేవగణాధిపు నెప్పుడు,
భావమునం బ్రస్తుతింతు భక్తి దలిర్పన్.

(2) సీ. పార్వతీహృదయేశుంబరమేశుఁగైలాస
పర్వతేశు మహేశు భవవినాశు,
సన్మునిస్తుతిపాత్రు సదమలచారిత్రుఁ,
బరమపావనగాత్రు భక్తమిత్రు,
హాలాహలాహారు నఖిలలోకవిహారు,
సురుచిరాకారుఁ ద్రిశూలధారు,
సద్భక్తపోషణు సర్వాత్మకారణు,
బాలేందుభూషణు ఫాలనయను,

తే. గీ. భూతనాయకు నవ్యయు భువనసాక్షి,
లోకరక్షణు నిజభక్తలోకనాథు,
నీలలోహితుంబశుపతి సర్వలోకాత్ము,
దేవదేవుని శంకరు దేవుఁ దలఁతు.

(3) కం. శంకరి మదదానవనా
శంకరి, నిజభక్తమతివశంకరి, వృషనా
శంకరి, శంకరుసతి పద
పంకేరుహములకు భక్తిఁ బ్రణుతు లొనర్తున్.

(4) చం॥ హరిఁబరమాత్ము నచ్యుతు ననంతునిఁ బారకృపాబ్ధి శిష్టపా
గరుడగమను మాహృదీశు, శుభగాత్రు, జగత్త్రయభర్తఁ, బావనుం

హారణుజగన్నివాసుఁ,గమలాక్షు,విరాజితలక్షణాంగు,సుం
దరవరమూర్తి,శ్రీధరు, నితాంతముధ్యానమొనర్తు శేముషిన్.

(5) ఆ. పంచశరునితల్లిపద్మాసనునితల్లి,
గంగతల్లిభక్తకల్పవల్లి,
తల్లితల్లిజగముతల్లివిష్ణుప్రియ
కవిజనములనెపుడుఁగాచుఁగాత.

(6) చం. సరసిజనాభు పుత్రునికి,సర్వజగంబులసృష్టికర్తకున్,
బరమదయాంబురాశికి,సుపర్వఋషీశ్వరసేవితాంఘ్రికిన్,
వరములవేడువారికినపారిగనిచ్చెడుతమ్మిచూలికిన్,
శిరమునహస్తయుగ్మమునుఁ జేరిచిమొక్కెద భక్తిమీరఁగన్.


(7) కం. వాణిని,ఖగవాహనసుతు
రాణిని,నిజభక్తనివహరక్షణి,వరక
ల్యాణిని,వీణాపుస్తక
పాణిని,నిత్యంబునేను భజియింతుమదిన్.


(8) సీ. శ్రీకరంబై యొప్పు శేషశైలంబున,
నెలకొనిజగములనేలుచుండు,
హారినీలనిభగాత్రువరభక్తజనమిత్రు,
మరకతమణిధారుదురితదూరు,
లలితపీతాంబరాలంకృతుఁ,గాంచన
మణిమయహారుఁ,గృపానముద్రు,
చారుసాలగ్రామహారవిరాజితు,
రాజితశంఖచక్రాభిరాము,

గీ. సుందరాకారు, సురలోకస్తుత్యుఁ, బరమ
పురుషు, ఘనసారచూర్ణోర్ధ్వపుండ్రధారి,
వివిధవరరత్నభూషణు, వేంకటేశు,
భక్తియుతముగ భజియింతు భావమందు.

9) ఉ॥ శ్రీయుతమూర్తి భానుకులశేఖరు రామనృపాలు కార్యధౌ
రేయుని, భక్తపాలనధురీణుని, దీనజనాళిరక్షణో
పాయుని, భవ్యకాయునిఁ, గృపాకరశీలుని, నిత్యసౌఖ్యసం
ధాయిని, నాంజనేయుని, జితారినిఁ, బావనిఁ, గొల్తు నెమ్మదిన్.

0) చం॥ ధరవర వేంకటాచలము దాపున నుద్భవమొంది వేడుకన్,
గరమనురక్తి శిష్టులనుఁ గాచుచు దుష్టుల నిగ్రహించుచున్,
గరుణ దలిర్ప భక్తజనకష్టముఁ బాపుచు వారిముక్తికిన్,
నిరవయి యుండునట్టి కపిలేశ్వరు పాదములాశ్రయించెదన్.






శ్రీ క పి లే శ్వ ర స్వా మి నే న మః.

(11) మత్త॥ కంటినిన్ను నఘాబ్ధి దాటఁగఁ గంటినీకృపచేత, నీ
వంటి దైవము వేఱు లేదనుకొంటి మానసమందు, నీ
కంటె నన్యుఁడు వేల్పు లేఁడని గట్టిగా నిను నమ్మినన్,
వంటునే దురితంబు లెవ్వరికైన శ్రీకపిలేశ్వరా.

న వ ర త్న ము లు.

(12) కం॥ గిరిజేశ నీస్వరూపము,
సరసిజసంభవునికైనఁ జక్రికినైనన్,
నరయుగ శక్యముగాదట,
తరమగునే పామరులకుఁ దగనిన్నెఱుఁగన్. ౧॥

(13) కం॥ నీవలన సంభవించును,
నీవలన నె వృద్ధినొందు నెల్లజగంబుల్,
నీవలన లయము నొందును,
నీవే కారణుఁడవు భూతనిఖిలంబునకున్. ౨॥

(14) కం॥ కలఁడందురుకొందఱునిను,
నిలఁగొందఱు లేదటంచు నెఱుఁగరునిన్నుఁ గాఁ,
గలఁడని లేదనికొందఱు,
గలవరపడుచుందు రెపుడు కైలాసపతీ.

(15) కం॥ ఉరిఁ జెప్పరు గెపుడునడుసున,
భారలియుఁ బంకంబు మేనఁ బొందని మాట్లఁ గాఁ,
దురితపు సంసారాబ్ధిఁ గాఁ,
భారలియు నీభక్తుఁ డెపుడుఁ బొందడ పంబుఁగా.

(16) కం॥ కర్మమునఁ జిక్కికొందఱు,
నిర్మలపర సౌఖ్యమొసగు నిన్నెఱుఁగక నే
దుర్మతిచేఁ జెడిపోదురు,
కర్మవశము మీరిపోవఁగలరె గిరీశా.

(17) కం॥ సకలచరాచరనివహము,
నను సనసం స్తననిన్ను నజానిర్ష నగా,
సుకరంబుకొని యూఁడఁగ,
సకలజగ త్ప్రభుసపుణ్యశర్వేశా.

(18) కం॥ శిష్టులపాలించుటను,
దుష్టుల శిక్షించుటను నీ ప్రహారకృతులను
స్పష్టముగ కన్నులఁ జూపదు,
దుష్టార్తిత సీలకంఠ చంద్రార్ధధరా.

(19) కం॥ నీవేపరబ్రహ్మంబవు,
నీవేబ్రహ్మయునుహరియునీవేతలపఁగ,
నీవేసర్వప్రపంచము,
నీవొకఁడుగాదు నీవెనిఖిలంబభవా. ౮॥

(20) కం. ఏపాపచయంబైనను,
నీపాదార్చనలచేతనిర్మూలంబౌ,
నేపునఁగ్రమ్మెడుచీఁకటి,
దీపముచేరూపుమాయుతెఱఁగునరుద్రా. ౭॥

(21) ఉ॥ ఒక్కఁడెసూర్యుఁడుండియునునొక్కొకనీటిఘటంబులోపల౯
నొక్కొకఁడైవెలుంగుక్రియ, నొక్కఁడవయ్యునునీవులోకమం
వెక్కడఁజూచినన్వెలుఁగుదెవ్వఁడుపెక్కుస్వరూపధారివై,
చిక్కుచుభక్తవర్యులకుఁ జిక్కకనన్యులకద్రిజేశ్వరా.

(22) కం॥ శ్రీకరశంభుసదాశివ,
ప్రాకటగౌరీకళత్రభవరోగహరా,
నీకృపనొందెడువారికిఁ,
జేకూరకయున్నెముక్తిశ్రీకపిలేశా.

(23) దండకము॥ శ్రీమన్మహాదేవ దేవోత్తమాదేవ తాసార్వభౌమాసు
రేంద్రాదిదేవార్చితా - యోగిసంసేవితా, సర్వభక్తాఘవల్లి
లవిత్రాపవిత్రా సుచారిత్రసోమాబ్జమిత్రాగ్నినేత్రా - త్రినే
త్రా, విపద్దుఃఖదుర్మృత్యుదారిద్ర్యసంతాపసంహారసద్భక్తమం
దారసర్వేశ్వరా - శ్రీకరా, చారుశీతాద్రిసంజాతపైత్రిలోక్య

మాతాసమేతావిధాతార్చితా - శాశ్వతా, నిన్నుసద్భక్తి
సేవించువారందఱుఁ బాపములఁ బాసి యీలోకమందెల్ల సౌ
ఖ్యంబులంబొంది మోక్షంబుఁ జేకొందురీశా - గిరీశా మహేశా,
హరా సాంబమూర్తీ - స్వభక్తానువర్తీ - త్రిలోకైకకీర్తీ - సదా
నందమూర్తీ - శివాశంకరా కాపిలేశా - నమస్తే నమస్తే నమః ॥

(24) ఉ॥ జయజయ భక్తమానసవశంకర నిత్యశుభప్రదాయకా,
జయజయ నీలకంఠ పురసంహార సంతతదీనరక్షకా,
జయజయ పార్వతీశ సురచారణవందితలోకపూజితా,
జయజయ లోకపాలననిశాచరభంజన భక్తరంజనా.

(25) కం॥ మంగళము త్రిపురసంహార,
మంగళము త్రిశూలహస్త మనసిజశమనా,
మంగళము త్రిలోచన, హర,
మంగళము త్రిలోకరక్షమహితశ్రేయా.




26) గీ. గద్యపద్యాత్మికంబగు గ్రంథచయము,
దుర్లభముగాక కొల్లగా దొరుకుచుండు,
నప్పటవు గద్యకావ్యంబు లరుదుగాన,
రచనఁ జేసెదఁ దీనిని వచనసరణి.

27) కం. శ్రీపతిపాదోదకమై,
కాపిలతీర్థంబు వెలయుఁ గాపువనందున్,
నోపికమునిఁ గొడువారికిఁ,
బాపములన్నియుఁ దొలంగి పావనమగున్.

(28) కం॥ ఒప్పఁగఁబురాణకథలన్,
జొప్పించెదఁగొన్నినిందు సులభపదములన్,
చప్పకనిహపరసాధక,
మిప్పావనచరిత, తప్పులేరకుఁడిందున్.

(29) ఆ॥ దోషమున్ననలిగిదూషణసేయక,
సారమునకుమిగులసంతసించి,
శ్రద్ధతోడదీనిఁజదివెదరనియెల్ల
పండితోత్తములనుఁబ్రస్తుతింతు,

(30) కం॥ ఇక్కపిలతీర్థచరితముఁ,
జక్కఁగసద్భక్తితోడఁ జదివినవినినన్,
గ్రక్కునఁబాపమువొలఁగును,
నిక్కముగాసుఖములమరునిహపరములలోన్.





శ్రీః అస్తు.

కపిలతీర్థ మాహాత్మ్యము.

(దేవలోకగంగోత్పత్తి వివరణము.)

శ్రీమదఖిలభువన భూషణంబగు భరతఖండంబునం బూర్వ సముద్రతీరంబున మహాబలిపురంబను నొకపట్టణంబుండె. అనేక వివిధ దానంబులచేఁ బ్రఖ్యాతిఁగాంచి మిగుల పరాక్రమశాలియైన బలిచక్రవర్తియను నొక రాక్షసరాజాపురంబును బాలించుచుండెను. అతండుతనబలపరాక్రమింబులచేభూలోకంబునంగలనెల్లరాజులంజయించివారిదేశంబుల నాక్రమించుకొని దేవలోకాధిపత్యంబునడయంగోరి సురేంద్రునిసాధింప సమకట్టి దండగమనంబుసేసి, దేవేంద్రుని రాజధానియగు నమరావతీనగరంబుఁజేరంజనికోటచుట్టునుం బట్టుగలుగ బలంబుల జవంబునవిడియించి, పొంచి, మార్గంబులెల్ల నడ్డకట్టుకొని ప్రళయకాలానలుని భంగిభాసిల్లుచున్న, నయ్యసురేంద్రుంగని సురేంద్రుండు భీతిల్లి యసురేంద్రుంగెల్వ నశక్యంబని మనంబున సంచి సకలదేవతాగణంబులతోడఁ దాను దేవలోకంబువిడిచిపోవ, బలిచక్రవర్తి జగత్త్రయంబునుం దనవశంబుఁజేసుకొని విశ్వవిజయుండై దీర్ఘకాలంబు రాజ్యంబు సేయుచుండె. అప్పుడు రక్కసకులగురుండగు శుక్రాచార్యుండాతనిచేత ననేకయాగంబులఁ జేయించుచుండ, నాయజ్ఞంబుల రాక్షసులు హవిర్భాగంబులం గొనుచుపచ్చిరి. ఇట్లు సురలోకంబసురుల పాలగుటయు, యాగహవిర్భాగంబులెల్ల రాక్షసులకుఁజేరుటయు దేవగణంబులెల్ల నెలవులంబాసి ద్రిమ్మరుచుండుటయు, దేవమాతయగు నదితి యెఱింగి తనభర్తయగు కశ్యప ప్రజాపతితోడ మొరయిడ, నాతండు దనమనోవల్లభపలుకు లాకర్ణించి, క్షణమాత్రంబు చింతించి తనజ్ఞానదృష్టిచే భావికాలకార్యంబాలోచించి యిట్లనియె.

ప్రాణేశ్వరీ; నీవు చింతింపవలదు. రాక్షసాధిపతియగు బలి నింతబలంబుగలుగుటయు, సురలోకంబతని కధీనంబగుటయు, నతం డేకచక్రాధిపతియై త్రైలోక్య రాజ్యసామ్రాజ్యంబు వడయుటయు, నిదియంతయు విష్ణుమాయవక్క వేఱొక్కటిగాదు. కాన నీవు సర్వాత్మకుండును, జగదీశుండును, నగు నారాయణసేవ జేసితివేని దానం గృతార్థురాలవగుదువని పలికినం బతికి సతియిట్లనియె.

స్వామీ! పరమేశ్వరుండగు నాహరినిం ధ్యానించుటెట్లు, మంత్రంబెయ్యది, ఆచారంబులెయ్యవి, యనియడిగిన నాగృహిణికి గృహస్థుండు పయోభక్షణంబను వ్రతంబుపదేశించి, తత్కాలంబును, దన్మంత్రంబును, దద్విధానంబును, దదుపవాస దానభోజనప్రకారంబులును, నెఱింగించిన, నదితియు పండ్రెండు దివసంబులు హరిసమర్పణంబుగా నా వ్రతంబు సేయ, నావ్రతాంతంబున శ్రీమన్నారాయణుండామెకుం బ్రత్యక్షంబై నంగనుంగొని. కృతాంజలియై యనేకవిధంబుల నప్పరమేశ్వరునుతించి, యసురలచే సురలకుంగలిగిన యిడుములనుడువ, నాకర్ణించి దరహాసితవదనుండై హరి యదితికిట్లనియె.

అదితీ! నేను నీనేమంబునకును భక్తికిని మెచ్చి నీకుం బ్రత్యక్షంబైతిని. నీకోరికందీర్ప నామనంబున కెంతేనియు సంతసంబగుచున్న యది. దైత్యులను వినయోపాయంబులచే జయింప నలవియే కాని బలంబుచేజయింప శక్యంబుగాదు. కాన దేవతలెల్ల హర్షింప, నేను నీకుం బుత్రుండనై పుట్టి, దానవుల రూపుమాపి, సురలోకంబునకు మరల సురేంద్రుని నధిపతిగావింతునని పురుషోత్తముండానతిచ్చి తిరోహితుండయ్యె. అంతనయ్యదితియుం గృతకృత్యయై సంతోషంబునం దనభర్తయగు కశ్యపునాశ్రయించి సేవించుచుండం, గొంతకాలంబునకు గర్భంబువాల్చె. ఆచూలాలికి నెలలంతకంతకెక్కుచును, నసురుల గర్వాలమునకు నెల్లలుసమీపించుచునుండ, విశ్వగర్భుండామె గర్భ

మందు దినదినంబునకుఁ బూర్ణుండై పెరిగిన, నామెకుఁ బ్రసవకాలంబు డగ్గఱె. తదనంతరంబున జతుర్ముఖుండరుగుదెంచి యదితిగర్భవాసుండై యున్న యక్కమలసంభవునుద్దేశించి యనేకవిధంబుల స్తుతియించి, చెచ్చెఱ నదితిగర్భంబు వెలువడి చిరకాలంబుగా విచ్చలవిడిలేక వర్తించుచుండు సురగణంబులం బ్రోవుమని ప్రార్థించిన, నజ్జగన్నాథుండు శంఖచక్రగదా కమలకలిత చతుర్భుజుండును, పిశంగవస్త్రుండును, మకరకుండలమండిత గండభాగుండును, శ్రీవత్సవక్షుండును, నలినచక్షుండును, నిరంతర శ్రీవిరాజితవనమాలికా పరిష్కృతుండును, గనక కంకణకాంచీవలయాంగద నూపురాలంకృతుండును, గమనీయ కౌస్తుభాభరణుండును, నిఖిలజనమనోహరుండును నై యుదయించి, దినదిన ప్రవర్ధమానుండై సాయుధ సాలంకారంబగు తన స్వరూపంబుఁ బాసి, గుజ్జురూపంబుధరియించి నిక[illegible]ప్రకాశుండై వడి [illegible] వయస్కుండై తల్లిముందర సముచితాలాపంబుల [illegible].

అంత నబ్బాలకునకు మహాత్ములు కశ్యప[illegible] పురస్కరించుకొని సముచితోపనయన కర్మంబులు సేయించిన, గొంత కాలంబునకు నక్కపటవటుండు దేశాంతరసమాగతులగు విప్రులం [illegible] భూసురోత్తముల దానంబులచేఁ దృప్తిఁ జేయు [illegible] గలండే యని వారలనడిగిన వారలా వటునకు నిట్లనిరి.

భూసురోత్తమా! భూసురుల [illegible] జెందియుండు భూవరుండు బలిచక్రవర్తి [illegible] డును లేడు. ఆచక్రవర్తి యిప్పుడు [illegible] చుండెడి. నీవా [illegible] నయ్యాగంబునకుఁ జనుము [illegible] జగతీత్ర యంబు [illegible] వేషంబుధరియించి, లోకంబులకుం [illegible] బయు [illegible]

గదలి రక్షోవిభుని చెంతకు భిక్షాగమనంబు సేసి, బలిమఖాంతర్వేదికావాటంబుదాటి, సభామంటపంబు దరియంజొచ్చి, వేదఘోషంబు లాలకించుచు, హోమకుండంబులందుఁ ద్రేతాగ్నుల వెలిఁగించు యాజకప్రకరంబులవీక్షించుచు, బహువిధాధ్వరవిధానంబులు సెప్పెడు సభ్యులంజేరి చర్చించుచు, తర్కించుచు, మఱికొందరంజేరి జటలుసెప్పుచు, గోష్ఠిసేయుచు, ముచ్చటలాడుచు, ననేకవిధంబుల నందఱికన్నియాపులై వినోదించుచు, నక్కపటవటుండు నిక్కంబగు రిక్త్రవిప్రుని చందంబున రక్కసతేని చెంతకుంజని, కుశపవిత్రాక్షతసంయుతంబును, లోకరక్షణ ప్రశస్తంబును, నగు తనదక్షిణహస్తంబుసాచి, వేదోక్తాశీర్వచనంబులతోడ నక్షతలాతని శిరంబుననిడిన, బలియాతనికి నమస్కరించి, యుచితపీఠంబుననునిచి, యాతనిచరణంబులందుడిచి, తనభార్య కాంచనపాత్రంబున జలంబులువోయ నవ్విప్రునిపాదంబులు గడిగి, తడియొత్తి, తత్ప్రక్షాళనోదకంబులు నిశాచరదంపతులు శిరంబులంజల్లుకొనిన ననంతరంబ నాయసురేంద్రుండావడుగున కిట్లనియె.

ఓ భూసురవర్యా! నీవెవ్వండవు. నీవాసస్థలంబెయ్యది. నీరాక వలనననే ధన్యుండనైతి. నావంశంబును నాజన్మంబును నేడుపావనంబయ్యె. నాయొనర్చుయాగంబు యోగ్యంబయ్యె. నాకోరికెలెల్లనీడేరె. నీవాంఛదీర్ప నే సిద్ధంబుగనున్నవాఁడ. నీకువలయునవి వస్త్రంబులో, కాంచనమో, ఫలంబులో, వన్యంబులో, గోవులో, గజంబులో, యశ్వంబులో, రత్నంబులో, రథంబులో, కన్యలో, గృహంబులో, గ్రామంబులో, భూములో, మఱియేవియో యెఱింగింపుమని ధర్మయుక్తంబుగాఁ, బలికిన బలివచనంబులకు మనంబున హర్షించి ధాత్రీసురేంద్రుండిట్లనియె.

ఓ దానవేంద్రా! నాయునికి పట్టెట్టిదని నేనెట్టుల గట్టిగ పక్కాణింతు; నేను సర్వవ్యాపకుండనై యుండువాఁడ; నేనెవ్వరివాఁడనని

నడుగుము; నేను స్వాయంభువు, నాకెవ్వరును చుట్టంబులు లేరు: నాస్వాత్మాంతంబటుండనిమ్ము. నీవింద్రాది దేవతలం జయించి త్రిలోకాధిపతియును, దానగుణప్రధానుండును నై, దానవ జనపాలనంబు సేయుచున్నవాఁడవు. హరులును, కరులును, గ్రామాదులను, నీరును నీకు ల్యానకును దగియుండుగాని, యెంటివాఁడనైన నాకవియనర్హంబులగుటంజేసి నేవాటింగోరనొల్ల. నాకు మూఁడడుగులభూమి యొసంగినవేని నేదానంతృప్తిఁజెంది యుండెదనని కపటవిప్రుండుపల్క నాతనికి దానవేంద్రుం డిట్లనియె.

ఓ విప్రుఁడా! నీవు పసిబాలుండవగుటంజేసి యుచితదానంబు లడుగ నేరనైతివి. నీవు కోరుకోరిక లీడేర్ప నేనుద్యుక్తుండనైయుండి నీవిట్టి యల్పదానంబుగోరుట నీయభాగ్యంబుగాని వేఱుగాదు. నాదాతృత్వప్రాబల్యంబించుకయైన నీవుమనంబునసెంచక పొరపాటుంజేసి [illegible] యల్పఫలంబునొందితివి. జగత్త్రయంబున నొక్క జగంబు [illegible] నను నేనునీకిచ్చియుండుదునని పగచుచుండు [illegible].

దనుజేంద్రా! నేనత్యాశనొందువాఁడగాను, మూఁడడుగుల భూఖండంబే నాపాలిటికి బ్రహ్మాండంబు. నాయందు [illegible] గాన పదత్రయంబును లేదనక నాకిచ్చిన [illegible] పలుకుచున్న యుర్వీసురునకు నుర్వీనాథుండు భూదానంబు సేయం దలంచి, యాకపటవటునికి చరణప్రక్షాళనంబు సేసి, తత్పాదజలంబు శిరంబునంజల్లుకొని, విధివిధానంబుగా బ్రాహ్మణయుధన[illegible] ధరణీసురునకు దానంబొసంగె; నట్టు బలిచక్రవర్తి చేసిన దానంబులనంతమని సెల్లరుగొనియాడిరి. అట్టు [illegible] భూదానంబుగ్రహించి యేదానంబును భూదానంబునకు సమానంబుగానేరదు కావున, ధాత్రీదానంబొసంగిన నీవిహపరలోకంబులం గీర్తిసుకృతంబుల నందుదువని బలికిం బలికి, మాయాభిక్షుకుండగు లోకనాథు

కుండు విశ్వరూపంబు ధరియించి, సర్వంబునుదానయై భూలోకంబెల్ల నొక్కపాదప్రమాణంబుగావించి, మఱియొకపాదంబున దేవలోకం బెల్ల నాక్రమించుకొని, మూడవపాదంబునకు స్థలంబుఁ జూపుమని బలి నడిగిన, నాయసురాధిపతి భీతుండుగాక మూడవపాదంబు దనశిరం బున నిడుమనినుడివిన, విష్ణుండట్లచేసి యాతనిబాతాళలోకంబునకుం బంపె.

విశ్వరూపధరుండైన త్రివిక్రముండు దనపాదంబుచే సురలో కంబాక్రమించుచో, నాపాదంబు బ్రహ్మలోకంబుందాకఁ, గమలసంభ వుండాయున్నత చరణకమలంబునుం గనుంగొని తనకమండలోదకం బునఁ దత్పాదసేచనంబొనర్ప, నజ్జలంబులు మందాకినీయను నామం బున వినువీథిం బ్రవహించె. తదారభ్యంబగు నాప్రవాహంబు నిరంత రంబును సర్వకలుషహారంబును నై దేవగంగయనంబేర్కొని దివిజలో కంబునం బ్రవహించుచుండు.

(భూలోకగంగోత్పత్తి వివరణము.)

పూర్వమయోధ్యాదేశంబును సగరచక్రవర్తియను నొకరాజో త్తముండు పాలించుచుండె. ఆతనికిఁ బుత్రసంతానంబు లేమింజేసి యాతండు భృగుమహర్షింగూర్చి హిమవత్పర్వతంబున ననేకవేలసంవ త్సరంబులు ఘోరతపంబొనర్చి యామహర్షి యనుగ్రహంబున దనప్ర థమభార్యయగు కేశినివలన నొక్కపుత్రునింగాంచి, ద్వితీయకళత్రంబగు సుమతియను నామెవలన నఱువదివేవురసుతులంబడసె. అంతఁగొంత కాలంబునకా నరనాథుం డశ్వమేధయాగంబు సేయఁదలంచి, హిమా చలవింధ్యశైలమ్ములకునడుమ యాగశాలనిర్మించి, యశ్వమేధప్రయ త్నంబొనరించి, యజ్ఞాశ్వంబొకచోటవిడిచి, తనయగ్రమహిషి వలనం బాఁబడసిన యసమంజనుండను పుత్రునకుఁ బుత్రుండును, దనకుఁబౌ త్రుండును, నగు నంశుమంతుండనువానిని నాయాగపశురక్షకునిగా నియ

మించె. అప్పుడయ్యంశుమంతుండా యశ్వంబురక్షింప

ప్రచండసురుండై యటకేతెంచి, యాహయంబును

పోయి పాతాళలోకంబుజొచ్చి, యచ్చట

సంయమిచెంతఁగట్టివైచి తానసరిమితానందముం

అనంతరంబ భూపాలుం డశ్వంబు

యఱువదివేవురపుత్రులంగని, యశ్వ

యున్నాడు, కాన మీరంద

బట్టి నిర్జించి యశ్వంబుం

క్రమంబులు మొఱయ ప్రస్థింపు

లోకంబెల్ల రయంబునంగ్రుమ్మరి,

క్కొక్క యోకొక్క యోజనంబు

పూర్వదిగ్భాగంబునుండి భూమం

రంభించి రసాతలముందాఁక ప్రవేశ

చరంబులనిర్జించుచు,

వీఁడ యాగవిఘ్నకరుండని

బుల జీవహింససేయుచుండ,

కడకేగి, యీయుత్పాతంబులు

మహామునికోపాగ్నిచే సగరసుతులు

దేవతల సమాధానపరచి

లుప్పతిల్లనతని పాతక్ష్వనంబు

గల యంత్రవ్యాయు

ద్రవ్వబడినదగుటచే సముద్రంబులు

బాతాళలోకంబునసుంబని యచ్చట

తురగాన్వేషణంబు సేయుచో, నొక్క

గ్ని చుండుటయు, నాతని

డుటయుఁ, గని వారి మనంబుల రోషహర్షంబులు పెనంగొన నొం డొరులకిట్లనిరి.

ఈకపటమునీంద్రుండేహయతస్కరుండుగాని వేఱొకండుగాడు. ఈచోరుండు గుఱ్ఱంబుదొంగలించుకొని యిటకువచ్చి నిక్కపుఋషీ శ్వరుండువోలె నేత్రంబులుమూసికొని తపంబొనర్చునట్లు నటించు చున్నవాఁడు. కాన నీతనివధియించి వేగంబుగ తురంగంబుంగొని పోవను చితంబని యఱువదివేవురును నొక్కటై నిజకరాయుధంబు లం ఝుళిపించుచు నమ్మునీంద్రునిడాయుచో, నాసంయమీశ్వరుండలిగి నేత్రంబులుదెరచిచూడ, నాతనికోపాగ్నిచే నాసగరనందను లఱువది వేవురును మడిసి భస్మరాసులైరి. పుత్రులశ్వంబుంగొని రాఁదడసిరని సగరుండు దనమనుమండగు నంశుమంతునింబంచిన, నతండు దమతం డ్రులచొప్పునంజని, పాతాళలోకంబుంజొచ్చి యందు భస్మరాసుల చెంతనున్న తురంగంబుంగని యచ్చటనున్న కపిలమహామునింజూచి నమస్కరించి, యనేకవిధంబులనాతని స్తుతియించి, హయంబు విడు పుమని వేడక, తనతండ్రులు భస్మంబగుటకుజింతించుచు, నమస్కరించి నిలువంబడియున్న యంశుమంతుం జూచి కృపానిధియగు కపిలుం డిట్లనియె.

బాలకా! నీపినతండ్రుల మరణంబునకు నీవు చింతించనేటికి? వారి పూర్వజన్మసంస్కరణానుసారంబుగ వారికట్టి మరణంబులు సం ప్రాప్తంబయ్యె. నీవశ్వంబుంగొని చని నీతాతకప్పగించి నీపినతం డ్రుల భస్మరాసుల నాకాశగంగచేఁదడిపిన, వారు పరలోకసుఖంబులు వడయుదురని నీవాతనికెఱింగింపుమని పలికిన, నంశుమంతుండామహ ర్షికి నమస్కరించి హయంబుంగొనిపోయి సగరునకిచ్చి కపిలమహాముని నుడివిన తెఱంగాతనికెఱింగించిన, నాసగరుండాపశువులనయాగంబు గడతేర్చి, యంశుమంతునకుఁ దనరాజ్యంబప్పగించి, ముక్తబంధనుండై

కపిలుం డానతిచ్చిన ప్రకారంబునఁదనపుత్రులఁబరలోకసుఖంబులందం జేయఁగడంగి, యాకాశగంగ నుర్వికిందెచ్చుటకై కమలసంభవుంగూర్చిముప్పదివేల సంవత్సరంబులు దపంబునలిపి తపోఫలంబుంగాంచకఁ బరలోకగతుండయ్యె.

అంత నాతనిమనుమండగు నంశుమతుండు ముప్పదివేలవర్షంబులు చతుర్ముఖుంగూర్చి తపంబొనర్చి విఫలుండై దేహంబువిడిచిన, నాతనిపుత్రుండగు దిలీపుండును నట్ల ముప్పదివేలసంవత్సరంబులుదపంబొనర్చి రోగంబులచేఁ బీడింపఁబడి మృతుండయ్యె. పిమ్మట నాతనిపుత్రుండగు భగీరథుండు దనవారందఱునుఁ దపోఫలంబులందకఁ బరలోకగతులగుటకుఁ గడుచింతిల్లి తనరాజ్యంబున బ్రధానులనిలిపి, వనజసంభవుంగూర్చి గోకర్ణాశ్రమంబునఁ బదివేలవత్సరంబులు ఘోరతపంబొనరింప, నాతనితపంబునకుఁ గమలాసనుండుమెచ్చి యాతనికిఁ బ్రత్యక్షుండై వరంబువేడుమనిన బ్రహ్మకు భగీరథుండు గడుభక్తిం గరంబులు మొగిచి యిట్లనియె.

ఓవిధాతా! నాతాత లిప్పటికి నూరువేల వత్సరంబుల క్రిందటఁ గపిలుని కోపాగ్నిచేమడిసి పాతాళలోకంబున భస్మరాసులైయున్నవారు. ఆభస్మరాసుల దివిజగంగచేఁ దడిపినంగాని వారలకుసద్గతులుగలగనేరవని యమ్మునీంద్రుండానతిచ్చి యుండుటంజేసి, సురలోకగంగను ధరాతలంబునకుందెచ్చునట్లు నాకు వరంబొసంగుమని భగీరథుండువేడ నాతనికిఁ బ్రజాపతి యిట్లనియె.

రాజేంద్రా! నీవు కోరినయట్లు దివిజగంగ భూలోకంబునకువచ్చునట్లనుగ్రహించితి. ఇప్పుడు వినువీధింబ్రవహించుచుండుగంగ యడ్డులేక నేలంబడిన, నయ్యుదకంబులు నిరర్గళప్రవాహంబై మేదినీ తలంబెల్ల నిండి భూతలంబును భేదించి పాతాళలోకంబునకుంజని, రెండుజగంబుల నుదకంబులచేనించి నశింపఁజేయుగాన, నంతరిక్షంబుననుండివచ్చు

గంగం దాల్ప హరుం డొక్కరుండ గాని వేఱొక్కండు సమర్థుండు గాఁడు. నీ వాతనిం బ్రార్థించి గంగను దెచ్చికొనుమని చతురాననుం డానతిచ్చి తిరోహితుం డయ్యె, నంత భగీరథుండు మహేశ్వరుం గూర్చి యొక్క యంగుష్ఠం బవనిపై మోపి యనేక శతవత్సరంబులు ఘోరతపం బొనర్ప, నాతని తపంబునకు మెచ్చి ఫాలాక్షుం డాతనికిఁ బ్రత్యక్షుం బై, మందాకినిం దన శిరంబునం దాల్ప నొప్పికొనిన, భగీరథుండు గంగం బ్రార్థింప సురలోకంబుననుండి గంగ వెల్వడి లోకంబు లెల్లఁ బగుల నతిఘోరంబుగ మ్రోయుచు భూలోకంబునకుం దిగంబడియె.

అట్లు పెచ్చు పేగి విచ్చలవిడి నింగినుండి యుర్వికిం బర్వు గంగం గని యంగజహరుం డా గంగ గర్వంబుఁ బాపం దలంచి, తన జటాజూటంబుం బెంప నా గంగ వచ్చి యమ్మహాదేవు జటాజూట మహాటవిం జొచ్చి యందుండి వెలువడి పోవఁ ద్రోవం గానక యచ్చట దిరుగుడుపడుచు వర్తింపుచుండె. అంత భగీరథుండు వెఱగంది త్రిపురాంతకుం దవ్వేఁడ, నా విషకంధరుండు దన మౌళియందున్న గంగను భూలోకంబునకుం బొమ్మనియనుప, నా గంగ భూతాధిపతి జూటంబుననుండి పాతాళంబునం జూపునిలి? యుప్పొంగి యుప్పొంగి బ్రహ్మాండభాండబుల్వగులం బెల్లుబ్బి, ధరాతలంబు తట్టు ప్రవహించి హిమాచలప్రాంతమందుండు బిందుసరస్సుం జొచ్చె. ఆ సరస్సునుండి యా జలంబు లేడుపాయలై, పావని, హ్లాదిని, నలిని, యను నామంబులచే మూడుపాయలు పూర్వదెసకును, చక్షువు, సింధువు, సీత, యను పేర్లచే మూడుపాయలు పడమటిదెసకును బ్రవహించి మఱియొక పాయ భగీరథుని వెంటం బోయి భాగీరథియనం బేర్కొనె. అట్లు సురలోకగంగ భూతలంబునకే తెంచి బిందుసరస్సుం జొచ్చి యందుండి యేడు శాఖలై ప్రవహించి యందొక పాయ భగీరథుని వెనువెంటఁ బాతాళలోకంబునకుం బోవుచుండ, మార్గంబున నొక్కయెడ జహ్నుమహాముని యాగం బొనర్చుచుండఁగా, నయ్యాగోపకరణం

బులన్నియు నాగంగా ప్రవాహంబునంగొట్టుకొనిపోయి జన్హుంబునకువి న్నంబుగలుగ, నమ్మునీంద్రుం డాగ్రహించి నింగికెంబోంగి చెలంగుతరం గంబులన్వెలుంగు నాగంగం దనదక్షిణకరకమలంబున నాకర్షించి యొ క్కగుక్కంబునం బానంబొనర్చె. అంత భగీరథుండు విగతమనోరథుండై కొంతదడవు మంతనంబునం జింతించి, యాజహ్నుమహర్షి ననేకవిధం బులం బ్రార్థింప, నాసంయమివరుండు దయార్ద్రచిత్తుండై తనకర్ణరంధ్రం బునం దాగంగ న్వెడలించి ప్రవహింపంజేయ, నదికారణంబుగా నాట నుండి యాగంగ జాహ్నవియనుపేరం బరగుచుండు.

కపిలతీర్థోత్పత్తి వివరణము.

ఇట్లు జహ్నుమహాముని కర్ణరంధ్రంబునుండి యాగంగ వెల్వడి భగీరథుని వెంటం బ్రవహించుచు రసాతలంబుసొచ్చి సగరనందనుల భస్మంబులచెంత కేగుచుండ, నక్కడ నొక్కప్రదేశంబున హరికళా వంశజుండును, గర్దమమహర్షిపుత్రుండును, నగు కపిలమహాముని శిలా లింగంబొక్కటిం గావించుకొని శివపూజ యొనర్చుచుండ, భగీరథుం డామునీశ్వరుంగని, గంగ యచ్చోటం బ్రవహించి యాసంయమి దేవతార్చ నను భంగంబుగలిగించిన, నాఋషీంద్రుండు జహ్నునివడువున నాగం గన్గోపించి వాంఛాభంగంబొనర్చునని వెఱచి, భక్తివశమానసుండై యా సంయమిపద వనజంబులకు వినయంబున మ్రొక్కి యిట్లనియె.

మునీంద్రా! నేననేక శతసంవత్సరంబులు తపంబొనర్చి యనేక బడుములంబడి, భస్మరాసులై నీచెంతం గూలియున్న నాపినతండ్రులకుఁ బరలోకగతులుగల్పింప నీయాజ్ఞానుసరణంబుగ నాకాశగంగ న్నీరసా తలంబునకుం గొనితెచ్చినాఁడ. ఇయ్యెడ నాగంగ ప్రవహించి నీవిష్వ వర్చించుచుండు మహేశ్వరలింగంబును, బూజాద్రవ్యంబులన్నియును, బ్రవాహంబునఁగలసి నీశివార్చనకు భంగంబుగలిగిన, నీకోపాగ్నికి నేఁ బాత్రుండనగుదు. కాన నాయందు గరుణించి నీపీఠస్థలంబువిడిచి చనిన,

గంగాజలంబు లిచ్చటఁ బుష్కలంబుగఁ బ్రవహించినాపినతండ్రులభస్మరాసులందడిపి వారలకుఁ బరలోకసుఖంబులొసఁగి, నన్నుఁ గృతార్థుం జేయునని పలికిన నాభగీరథునకుఁ గపిలుం డిట్లనియె.

రాజేంద్రా! నానుడివిన తెఱంగున నీవిన్ని యిడుములంబడి తెచ్చిన గంగ నీపినతండ్రుల బవిత్రులం జేయుట యుచితంబు. నీవు గైకొనివచ్చిన యీగంగాప్రవాహంబునుండి యొకశాఖ నావెంబడివచ్చునట్లనుజ్ఞ యొసంగెదవేని నేనీ మహేశ్వరలింగంబుతోడ భూలోకంబునకుం జనియెదనని కపిలుండు వాక్రుచ్చిన, భగీరథుండందుల కియ్యకొని యాజాహ్నవీదేవిం బ్రార్థింప, నాగంగాప్రవాహంబునుండి యొకపాయ భూలోకంబునకుం బోవునట్లు జాహ్నవి యనుగ్రహించె. తదనంతరంబ కపిలుండు కైలాసపతిన్వేడ నమ్మునీంద్రుండర్చించుచున్న యాలింగంబు భూమినింభేదించుకొని భూతలంబున శేషాచలంబునకు దక్షిణదిగ్భాగంబున నుద్భవించి కపిలలింగంబనం బేర్కొనియె. ఆమహేశ్వరలింగంబు వెంటఁ గపిలుండును, భాగీరథీజలంబులును, బాతాళంబుననుండి భూలోకంబునకుం బఱతెంచి, యాకపిలలింగంబునకుఁ [illegible] గంగాజలంబులిరవుగైకొని యొక్కసరోవరంబై కపిలతీర్థంబను నామంబునం బేర్కొనియె. ఆమహేశ్వరలింగంబునకుఁ జెంతఁ గపిలమహాముని యొక యాశ్రమంబు నిర్మించుకొని యాతీర్థంబున స్నానసంధ్యాదికృత్యంబులం దీర్చుకొనుచు, నాసరోవరజలంబుల రుద్రాభిషేకాదికృత్యంబులకు వినియోగించుకొని యాశంకరలింగంబు నర్చించుచు, చిరకాలంబచ్చట తపంబొనర్చుచుండె. రసాతలంబున శేషించియున్న గంగాజలంబులు సగరనందనుల భస్మరాసులపైఁ బ్రవహించి వారికిఁ బరలోకసుఖంబులు గలిగించె. ఇట్లు శ్రీమహావిష్ణు పాదపద్మప్రక్షాళనజలపూరితంబగు నాకపిలతీర్థంబు నిరంతరపయోధరంబును, సమస్తపాపక్షయకరంబును, సర్వమంగళప్రదంబును, సకలజన మనోహరంబును,

నపరిమిత జంతుజాలసేవ్యమానంబును, ననేకబ్రాహ్మణజన జీవనాధారంబును, దివ్యపరిమళోదకపూర్ణంబును, నిష్టకామ్యార్థ ఫలదాయకంబును పుణ్యవృద్ధిహేతుభూతంబును, సకలతీర్థయాత్రా ఫలదాయకంబును, సమస్తజన బాహ్యాంతరపవిత్రకరంబును, సమస్తైశ్వర్యకరంబును, నాయుర్వృద్ధికరంబును, నిరంతరానేక భక్తజనసేవ్యంబును, ముక్తిదాయకంబును, ననవరతనగజగంగపతననేత్రానందకరంబును, నై యొప్పుచుండు.

ఆతీర్థంబున శ్రద్ధాపూర్వకంబుగ స్నానంబుజేయువారు పాపరహితులై మోక్షార్హులగుదురదియునుంగాక, తత్తీర్థంబున శ్రాద్ధంబొనర్చువారి పితృదేవతల మృతపానంబుజేసినంత తృప్తినొంది, యనవరతంబు స్వర్గలోకసుఖంబు లనుభవించుచుండుదురది యెట్టులనిన.

(శ్రీమన్నారాయణ దేవతాధిక్యము.)

పూర్వమొకప్పుడు కశ్యపాదిమునివరులు గంగానదీ తీరంబున నొక్కచో యాగంబొనర్ప నుద్యుక్తులై త్రిమూర్తులయందు యజ్ఞఫలభోక్తయగు దేవుండెవ్వండని తమలోదాము వితర్కించుచుండ, నారదుండాతరి నచ్చటకేతెంచిన, యాగఫలభోక్త యెవ్వండని కశ్యపాది సంయమీశ్వరులు కలహాశనునడుగ, వారికి నారదుండిట్లనియె,

మునీంద్రులారా! మీరు సత్క్రతువులంజేసి లోకంబులకు సుఖంబులు గలిగించుచుందురు. మోక్షప్రదుండగు దేవుండెవ్వండని విచారించి యాదేవునకు సవనఫలంబుల నర్పించిన, మీకును నిహపరలోక సుఖంబులుగలుగుగాని, పాత్రాపాత్రంబులెఱుంగక మీరు సవనఫలంబులుసమర్పించిన మీకట్టి యాగంబులవలన నిహపరలోకసుఖంబులుగలుగ వట్టగువలన, మీరు త్రిమూర్తిపరీక్ష యొనర్చి ముక్తిప్రదుండైనమూర్తికి యాగఫలంబులర్పింపుడని నియోగించి నారదుండరిగె.

అంత నమ్మునులెల్లం గుమిగూడి మూర్తిత్రయంబున మోక్షప్రదుండెవ్వండో పరీక్షించు నుపాయంబు యోజించి, ముక్తప్రదుండైన

మూర్తిని విచారించుకొనిరమ్మని భృగుమహామునినంపిన, నమ్మునీంద్రుం డుదొలుత సత్యలోకంబునకేగి తపోజనపరివృతుండై కొలువున్న బ్రహ్మ న్వీక్షించి మ్రొక్కి యాకమలాసనుండనుజ్ఞనొసంగక మున్నాతండు గూర్చుండినంజూచి విధాతగోపోద్దీపితమానసుండై, కోపంబాంతరంగంబున నడంచికొని భృగునితో మాట్లాడకనుండినం గనుంగొని, యామునీంద్రుండు, బ్రహ్మరజోగుణ ప్రధానుండుగాన మోక్షప్రదుండు గాడని యెఱింగి యాచతుర్ముఖునకు భూలోకంబున నాలయంబు లేకుండునని నిశ్చయించి, దిగ్గునలేచి రజితాచలంబునకుంబోయి పార్వతీసమేతుండై క్రీడించుచున్న కైలాసపతింగాంచి నమస్కరించిన, నప్పుడా మహేశ్వరు చెంతనున్న గౌరిదేవి లజ్జాక్రాంతయై దవ్వునకరుగ, నట్టితరి నమ్మునీంద్రుండట కేతెంచెనని క్రోధమానసుండై భాషింపకుండిన త్రినేత్రుంగని, భృగుండా రుద్రుండు తమోగుణ ప్రధానుండగుటవలన నతండు ముక్తి ప్రదాత కాడని తెలిసి, యాముక్కంటికి శరీరపూజ లేక లింగపూజ యగుంగాక యనినిశ్చయించి, యందుండి యాసంయమి వైకుంఠంబునకఱిగి శేషతల్పంబున లక్ష్మీసమేతుండై శయనించి నిద్రించుచున్న శ్రీమహావిష్ణుంగని నిజపదంబెత్తి యాహరి వక్షస్థలమందుఁదన్నిన, నాపాదతాడనంబుచే శ్రీనివాసుండు మేల్కాంచి దిగ్గునలేచియమ్మునికిఁ బ్రదక్షిణనమస్కారంబొనర్చి, యర్ఘ్యపాద్యాదివిధులంబూజించి, యుచితాసనం బిచ్చి, తనుఁదన్నిన యమ్మునిపాదపద్మంబును దనతొడపైనిడికొని యొత్తుచు వినయంబున నమ్మునికిట్లనియె.

మునీంద్రా! నీ యాగతంబెఱుంగక సేవవహించి నిద్రించుచుండినందులకు నపచారినైతి. నాయపచారంబునకుం దగిన శిక్షయొఱింగి నన్ను నీవు పాదతాడనంబొనర్చితివి కాన నాకు పరమానందంబయ్యె. కఠినమగు నావక్షస్థలంబున నీమృదుపదంబు దగిలి నీపదంబెంత నొచ్చెనోయని వగచెదఁగాని నాయురంబున కించుకయైన నొప్పిగలుగదయ్యె.

నని పలికి యమ్మునీంద్రునికిఁ బాదప్రక్షాళనంబొనర్చి, తత్తీర్థంబు శిరంబు
నం బ్రోక్షించికొని, భాసురంబగు భూసురపదరేణు వీసుదినంబున నా శి
రంబునం బొకి నేధన్యుండనైతినని పల్క, భృగుమహాముని సంతసంబంఁ
భయభక్తియుక్తంబుగ హరి ననేకవిధంబుల స్తుతియించి యాపుండరీకా
క్షునివీడ్కొని చని, భాగీరథీతీరంబున యజ్ఞంబులు సేయుచున్న కశ్యపా
దిఋషులం జేరి, త్రిమూర్తులం దాను పరీక్షించి బ్రహ్మ రాజసగుణుండనియు,
రుద్రుండు దామసగుణుండనియు. హరి సత్వగుణుండనియు, దానెఱిం
గిన వృత్తాంతం బా సంయములకుం జెప్ప, వారలాకర్ణించి సంతసించి
శ్రీమన్నారాయణుండొక్కఁడే మోక్షప్రదాతయని నిశ్చయించి క్రతుఫ
లంబులన్నియు నారాయణునకే సమర్పించుచుండిరి. కాన ముక్తిదా
యకుండగు శ్రీమహావిష్ణు పాదపద్మప్రక్షాళన జలంబులవలనఁ గలిగిన కపి
లతీర్థంబున భక్తియుక్తంబుగఁ గ్రుంకులిడువారికి ముక్తిగలుగుట
నిస్సంజేహంబు.

(శ్రీమహావిష్ణు పాదస్పర్శప్రభావము.)

తొల్లి గౌతమమహర్షి పత్నీసమేతుండై యొకయాశ్రమంబునఁ
దపంబొనర్చుచుండ, నొకనాటిరాత్రి దేవేంద్రుండు కుక్కుటరూపంబున
గౌతమాశ్రమంబు కడకువచ్చి నడురేయింగూయ, నామునీంద్రుండా
కోడికూతవిని తెల్లవారుజామాయెనని తలంచి, తనవాడుకచొప్పున
స్నానాద్యనుష్ఠానంబులం దీర్చుకొనన్ జెంతనుండు నదికింబోవ, నాతరి వే
చియుండిన నింద్రుండాలస్యంబు సేయక గౌతమాకారంబుఁ గైకొని గౌత
మాశ్రమంబుం బ్రవేశించి, యాసంయమీంద్రుసతియగు నహల్యాదేవింబొం
దమగు కేళింబనిసి, మరలిపోవ నుద్యుక్తుండై యుండు సమయంబున
గౌతముం డెదురువచ్చుటంగని భీతిల్లి, నిర్జరేంద్రుండు మార్జాలంబై
యాఋష్యాశ్రమంబునం దిరుగుచుండె; నంత నాగౌతముండా సురా
ధిపతి కృత్యంబును దన దివ్యదృష్టివలన నెఱింగి కోపించి, యాతనింగని

నీవముష్కుండవై నీశరీరంబంతయు యోనిమయంబగుఁగాకయని యా సురేంద్రుని శపియించిన, నాశాపంబఖండమై యాతనియండంబు లప్పుడే యూడిపడి యాతని దేహంబెల్ల యోనిమయంబయ్యె. గౌతముం డంత నహల్యాదేవింగని నీవు పాషాణంబై యెండ గాలి వానలనుండుదువు గాక యనిశపియించె. అంత నాయహల్యా సురేంద్రుల మ్మునీంద్రునకు భయభక్తులనమస్కరించి మాకిచ్చినశాపంబుల కంతంబులెవ్వియనియ డుగ, వారికి గౌతముం డిట్లనియె. దేవేంద్రా ! నీశాపంబున కంతంబు లేదైనను నీదేహమందలి యోనులితరులకు నేత్రంబులవలెఁగనుపడుచు నుండునని చెప్పిన నట్లయయి, యాకారణంబున దేవేంద్రునకు సహస్రాక్షుండను నామంబుగలిగె; నటనాసంయమి యహల్యంగని శ్రీమన్నారాయణుండు రామావతారంబున నిన్నుఁ గాలంద్రొక్కిన నీకు శాపవిమోచనంబగునని పలికిననిన, నహల్యాదేవి తత్క్షణంబ పాషాణంబై పడియుండె; నంత సురలు దేవేంద్రుని తెఱంగెఱింగి యాతనికి మేషవృషణంబులుదెచ్చి సంధించిరి. అదిమొదలు మేషంబులు శ్రేష్ఠంబులై యాగంబులంజంపఁ బడుచుండు. శ్రీమహావిష్ణువు దశరథపుత్రుండై విశ్వామిత్రమహర్షి వెంట మిథిలానగరంబునకుంబోవు సమయంబున, నహల్యాశాపప్రకారం బెఱింగిన కౌశికుండా దాశరథిం గౌతమాశ్రమంబునకుం గొనిపోవ, జిరకాలంబుగా శిలారూపంబై పడియున్న యహల్యాదేవి, మష్టుగడిగినబంగారువోలె, శ్రీరామపాదపంకజ మారీకృతాఘ సందోహయై శిలారూపంబుమాని తనతొంటి శరీరంబుదాల్చె మఱియును.

మున్ను సుదర్శనుండను గంధర్వుం డొక్కఁడు రూప సంపద్వర్గంబులంజొక్కి విమానంబెక్కి దిక్కులంజరించుచుండ, నొక్కయెడ నాతండు గురూపులైన యాంగిరసాది ఋషులంగని నగిన, నీవు రూపదర్పంబున మమ్ముంగని నగితివి కాన నీవు సర్పంబై యీయడవినుండువని వారాతని శపియించిరి. విద్యాధరుండా శాపంబునను మిగులచిం

తించియమ్మునీశ్వరులనవినయంబుగఁ బ్రార్థించిన వారుదయార్ద్రచిత్తులై యతని కిట్లనిరి.

భక్తరక్షణార్థంబుగ జనార్దనుండు యదుకులంబున శ్రీకృష్ణుండై యుదయించి యొక్కదినంబున నీయరణ్యంబునకు రాగలండు. నీవా తనిపదంబునం దన్నంబడి శాపవిముక్తుండవగుదువని యాసంయమీంద్రులు వక్కాణింప నాగంధర్వుండు చయ్యన లీలావిహారంబు మాని లేలిహానంబై యాకాంతారంబునఁ జరియించుచుండె.

అంత నొక్కనాఁడు శ్రీకృష్ణుండు నందాదిగోపకులంగూడి యావనంబుననుండు నంబికాదేవి దర్శనార్థము యుటకుం బోయి, సరస్వతీనదీజలంబుల స్నానంబులొనర్చి యాయమ్మా దేవి నర్చించి కానుకలిచ్చినాటి రాత్రి యాయాలయంబున నివసించియుండ, సర్పరూపంబున నాయాలయంబున వసియించియున్న గంధర్వుండచట నిద్రించుచున్న నందు నింగబళించి చుట్టుకొనిన, నందుండు మేల్కాంచి భీతచేతస్కుండై మొఱయిడ, నంతనిద్రించుచున్న శ్రీకృష్ణుండు దిగ్గున లేచి నందునిఁ జుట్టుకొనియుండిన సర్పంబునుఁ బాదతాడనంబొనర్ప, నాసర్పంబు సర్పరూపం విడిచి తన పూర్వరూపంబగు గంధర్వరూపంబుఁ దాల్చి హరికిమ్రొక్కి తనస్వస్థానంబు జేరెనుగాన. ఇట్టి ప్రభావంబుగల పాదసేచనోదకంబుల నీకపిలతీర్థంబట్లు సర్వసిద్ధిదాయకంబు గాకుండు నిదియునుంగాక.

శేషాచలోత్పత్తి వివరణము.

అనిలుండొకనాఁడు శ్రీమహావిష్ణుదర్శనార్థంబువై కుంఠంబునకుం బోయి, హరిమందిరద్వారమునందాతఁడే గావలియున్న శేషుండాపవను నిరాకరించి, లోనికింజనవలదని నాయుదేవునడ్డగింప, నమస్కారతుండు నిలువక నాగాధిపుం దిరస్కరించి లోనికింజనుచుండ, శేషుండాగ్రహించి తను చుట్టచేసి వాయువునిం డబట్టిగొండె.

అంతనాగంధవహుండు రోషావేశంబు ప్రాంగశేషుని దుర్భాషలందిట్టిన, మారుతుం డోర్వఁజాలక మారుదుర్భాషలం బలుకుచు నిరువురును దామొకరికంటె నొకరుబలవంతులని కలహించుచుండ, వారిరభసంబువిని వారిలోపలనుండి వారిచెంతకువచ్చిన వాతూలుండు హరింగని యిట్లనియె.

దేవా! సర్వజీవాంతర్యామియు సమస్తజగదాధారుండనునైశేషునికన్న బలవంతుండనైయుండు నన్నీనాగాధముండు దృణీకరించి మెడబట్టిత్రోసి నాకుఁబరిభవంబొనర్చెనని పలికినవిని శేషుండు గోపాటోపంబున నిట్లనియె.

వైకుంఠపతీ! బహువిధబ్రహ్మాండభాండోదరుండైన నిన్నును, విపులాద్రిగణయుతంబగు ధరాతలంబును, భరియించుచుండు నేనీతనికన్న బలవంతుండుగాని తక్కువైనవాఁడగాను. కాన నాకాహారంబై నీతండు నన్నుఁ దృణీకరించుట యుచితంబుగాదని పలికిన హరివారిరువురి వివాదోక్తులాకర్ణించి వారి కిట్లనియె.

మీయిరువురిబలతారతమ్యంబుల నేనూరకనెఱుంగనేర. నేనొకయుక్తి చెప్పెద. మీరట్లొనర్చెదరేని సుకరంబుగ మీబలాబలంబు లెఱుంగందగునని శ్రీహరి యానతిచ్చిన వారందుకు సమ్మతింప శేషతల్పుండు శేషునకిట్లనియె.

పన్నగేంద్రా! మేరుపర్వతంబు కడనాగిరీంద్రంబునం బుట్టిన వేంకటాద్రియను నొక నగంబుగలదు. నీవాపర్వతంబు చుట్టుంజుట్టుకొనిఫణంబుల బిగఁబట్టి యదుముచుండ, వాయువు జనబలంబుచేనాకొండనెగరమీటిన, నీకన్న నాతండు బలవంతుండనఁదగు. సమీరుండట్లు సేయనోపక పోయిన నీవాతనికన్ననధికుండవగుదువని పలికి సమీరుంగనిరమావల్లభుం డిట్లనియె.

మారుతా! పన్నగేంద్రంబుచేఁ జుట్టంబడు వేంకటగిరిని నీవు నీబలంబుచేఁ బైకినెగరమీటినట్టయిన నీవాతనికంటె నధికుండనఁబడుదువు, లేకపోయిన పన్నగేంద్రుండు నీకన్న బలాధికుండ నంచగునని విష్ణుండానతిచ్చినవిని మహాప్రసాదంబని మ్రొక్కి పవనశేషులిద్దఱును మేరుపర్వతంబుఁ జేరంజనిరి. అందు నాగేంద్రుండచ్చటనున్న వేంకటాద్రి చుట్టునుం జుట్టుకొని, సహస్ర ఫణంబుల బిగఁబట్టి యుండెనంత, గంధవహుండు నిజశక్తిం బెంచి యాగిరిపై వీచుచుండె.

అట్లా వేంకటాచలంబుపై నిజశక్తి కొలది మారుతుండ నేకదినంబులు వీచుచుండఁ దుదకా పర్వతంబు దన్నుఁ జుట్టియున్న శేషునితోడ గాలిపటంబువలెఁ బైకెగరి, తిరుపతిపురంబున కుత్తరభాగంబునం బడియె. ఇవ్విధంబున నాగాధిపు నోడించితినని సంతసించుచు, మారుతుండు వైకుంఠంబునకుం జని తనజయంబు హరికి విన్నవించె.

శేషుండు దా నోడుటకు మిగులఁ జింతించుచు మరల వైకుంఠంబునకుఁ బోవలజ్జించి యా వేంకటనగంబునుం జుట్టుకొనియున్న పట్టువదలకయున్నంగని బ్రహ్మాది దేవతులాతనికడకు వచ్చి యాతనినాదరించి రందు బ్రహ్మ శేషునకిట్లనియె.

నాగేంద్రా! నీవు పవనునకోడితివని చింతింపవలదు. నీవీపర్వతంబువలె గిరిరూపంబున నవనిపై నుండెదవేని నీపై శ్రీనివాసుండనవరతంబు వసించు నట్లొనర్చెదనని శేషునకభయంబిచ్చి బ్రహ్మాదులు నిజనివాసంబుల కరిగిరి. అంత శేషుండు వేంకటాచలంబునం జుట్టిన చుట్టువదల్చుకొని లేచి, యాపర్వతంబుపై శిరంబు సోకఁ జాగిలఁబడి వైకుంఠపతికి సాష్టాంగదండప్రణామంబొనర్చుచుఁ బర్వతాకారంబునొందె. అందు ఫణాగ్రప్రదేశంబు వేంకటాచలంబనియు, మధ్యప్రదేశం బహోబలంబనియుఁ, బుచ్ఛప్రదేశంబు శ్రీశైలంబనియుఁ బ్రసిద్ధిఁ జెందియుండు.

ఇట్లేర్పడిన నావేంకటాచలంబు సర్వక్షేత్రసర్వతీర్థమయంబును, సఖిలఫల ద్రుమపుష్పలతాశోభితంబును, నానావిచిత్ర ధాతుప్రకాశం బును, నై విలసిల్లుచు, శేషునకు వరంబిచ్చి పోయిన పరమేష్ఠిప్రార్థ నానుసరణంబుగ వైకుంఠపతికినివాసంబై, యఘంబుల నణఁచుటయం దగ్రం బును, సమస్త దేవతావాసంబును, సకల మునిజన సేవ్యంబునునై యొప్పుచుండు.

ఇట్టి వైకుంఠపతికి వాసంబగుటచే బరిగ్రహింపఁబడిన వేంకటనగంబు నుండి ప్రవహించుజలంబులు కపిలతీర్థంబునం గలసి మహాతీర్థంబును నింకయుఁ బావనంబుగాఁ జేయుచుండును.

(కపిలతీర్థప్రభావము.)

శ్రీకాళహస్తిపురంబునఁ బురంధరపురోహిత సమానుఁడగు గుణా ఢ్యుండను నొకవిప్రుండుండె. అతఁడు దక్షిణాయనంబునఁ దనభార్యయగు చంద్రరేఖను విహారరతికిం బిల్వ, నామె పగ్గెంటనుండు సమయంబునఁ బగటిరతి దగదని యనేకవిధంబుల భర్తను వేఁడ్వ, నాతండు వినక మదన ప్రేరితుండై కామోద్రేకంబుఁ బట్టఁజాలక నామెను బలాత్కారంబునఁ జేయఁగాఁ, బతియాజ్ఞ మీరుట ధర్మంబుగాదని యెంచిన మహాచంద్రరేఖను జతపున కిట్లనియె. మీరు సమిత్కుశ తులసీ పుష్పార్థంబుగ నదీతీరోపవనంబందుండిన, నేనప్పుడటకు వచ్చెదను కలయంబుగానివచ్చి యచ్చట మీసంకల్పంబు నెరవేర్చెదనని నమ్మఁబలుకఁ, నావిప్రుండది యాదిగ్గ్యాన స్వర్ణముఖరీ నదీతీరంబందున్న పుష్పవనంబుం జేరి యచ్చోటికంత కుముందువచ్చి కాంచనభూషణ ధవళాంబరాలంకృతయై పటీర పిలకుం తలంబులు మెరయ గూర్చుండియున్న సుందరాంగియగు నప్సరోజాతి చేడియ లస్త్రీనింగని మోహించె. అట్టిసమయంబునఁ దనసతి యనుమతించినట్లు జూచి, నీగుణపరీక్షకై రమ్మంటి నంతియకాని యపచారంబునకుఁ గాదు, శ్రాద్ధదినతిథియ లాచరించు దివాసమయంబున రతిక్రీడాసక్తుఁడ నేనొప్పు

దు నేయని చెప్పి యామెనింటికిం బంపి, యాచండాలస్త్రీసమీపంబునకుం
బోవుచుండ, నది యావిప్రుంగని లేచి మ్రొక్కి దవ్వునకరుగుచుండ,
మూఢవుండును దానిం వెంటబోయిన, నా బ్రాహ్మణునిం గాంచి యాచం
డాలస్త్రీ యిట్లనియె. నేను చండాలస్త్రీయని చెప్పకొన లజ్జించి
దూరంబునకరుగుచుండ, నేచండాలస్త్రీయని నీ వెఱుంగక నీవును
నా వెంట వచ్చుచున్నావు. నీవు దూరంబున కలుగుమని చెప్ప, నాధరణీ
సురుండు దానిన్వీడిచి పోక బాలకమతిమతి వెంబడించి పోవుచు, నా
స్త్రీ కిట్లనియె. ఓలలనాశిరోమణీ! నీవంటిసౌందర్యవతిని బ్రహ్మదేవుండు
నీచజాతియందుం బుట్టించి యుపవనగాచిన వెన్నెలకరణి యొనర్చెనందు
కేమివిధి నేమందు! లవణసముద్రంబునం బుట్టినరత్నంబుల దేవతలు శిరం
బులం ధరించు తెఱంగున నీచజాతిస్త్రీవైనను నిన్ను నే నరయించినా కౌగిటం
జేర్చికొని యనను యావిప్రుండు లజ్జయుడిగి వివరంబుగ బల్కిన
నాతని కా స్త్రీ యిట్లనియె.

బ్రాహ్మణోత్తమా! స్త్రీపురుషజాతిద్వయంబునుం గల్పించి
నాలుగుజాతుల నిర్మాణంబొనర్చ యేజాతిపురుషుండా జాతిస్త్రీని వి
ధ్యుక్తంబుగ వివాహంబు జేసికొని స్వభార్యయందు సంతానంబువడసి
పరస్త్రీసంగమంబపేక్షించక నుండవలయునని ధర్మశాస్త్రంబులు చెప్పు
చుండ, నీవట్టిధర్మంబుల నెఱింగియు చండాలస్త్రీసంభోగంబున కాశించు
వగునే? బ్రహ్మకులంబునం బుట్టి జాతకర్మాది షోడశకర్మలకు నర్హుం
డవై యుండి నీవు నన్నంటందగదని యెట్లనిన; నీ దేహంబు వేదపూరితంబై
నీ శ్రోత్ర నేత్ర నాసాపుట జిహ్వా పాణి పాదంబులు పుణ్యకథా శ్రవణ భగవ
ద్దర్శన హరిపాదార్చిత తులసీపుష్పాఘ్రాణ వేదాధ్యయన దాన తీర్థయాత్రా
దిసత్క్రియలచేతం బవిత్రంబులైనవి. మదీయ శ్రోత్రప్రముఖేంద్రియంబులు
దుష్కథాశ్రవణాది దుష్క్రియలచే నపవిత్రంబులైనవి. కాన, నాశరీర
సమాగమంబు నీవపేక్షించందగదని ధర్మశాస్త్రసిద్ధంబుగం బలుకుచున్న

యా స్త్రీనిం జూచి యోర్వజాలక నవ్విప్రుం డావనితం బట్టుకొనం బోవంగా నది పాపభీతిచే రోదనం బొనర్చుచు, దేవతల నుద్దేశించి, యావిప్రుండు నీచజాతినైన నన్నుం గలసి జాతిభ్రష్టుండై నరకంబులోఁ బడను ద్యుక్తుండై యున్నాఁడు, నావలన దోషంబు లేదు, మీరందఱిందులకు సాక్షులని చెప్పి తొలఁగిచనుచుండ, నాబ్రాహ్మణుండు బలాత్కారంబుగ దానిం బట్టి కలసె, నంతనది యతనిం గని బ్రాహ్మణా! నీవు కులహీనుండవైతివి, నీ వింక యజ్ఞోపవీతవిసర్జనం బొనర్చి చండాలజాత్యాహారుండవై నన్నుం గూడి యుండుమనిన నందులకాతం డియ్యకొని దానితోడ గృష్ణానదీతటంబున ద్వాదశవర్షంబులు కామభోగంబుల ననుభవించుచుండె. అంతఁ గొంతకాలంబునకుఁ గుంతలమ్మృతినొందినఁ, మూఢవుండగు దుఃఖాక్రాంతుండై యొంటరిగా సంచరించుచు మఱికొంతకాలంబునకు వివేకుండై, తనపూర్వపవివేకంబునకుం బశ్చాత్తాపంబు నొందుచుండె.

ఇట్లుండ, నొక్కనాఁడు భక్తులు గొందఱా మార్గంబున వేంకటాద్రికిం జనుచుండ, నాజాతిభ్రష్టుండు వారి వెంటం జని, దారియందు వారు విడిసిన స్థలంబుల దానును నిలిచి, వారు భక్షించి పారవైచిన యెంగిలి యన్నంబుం దినుచు, వారు కపిలతీర్థంబునకరుగ దానును వారితోడ నా పుణ్యస్థలంబునకుం బోయి, పర్వతంబునుండి దుముకు నా గంగం గని నమస్కరించి, వారా తీర్థంబున మునుఁగుచుండ, నాతీర్థంబునుండి వెలికిఁ బ్రవహించు జలంబులం దానుగ్రుంకి, వారందఱు క్షౌరంబు సేయించుకొనుచుండఁ దానును వపనంబు సేయించుకొని, యా ప్రవాహంబున వెనుకల మునిఁగి, వారు పిండప్రదానంబులు సేయుచుండఁగని తానునుమ్మెత్తికతోఁ బిండంబులు సేసి యాతీర్థోదకంబులం బ్రోక్షించి తనపితృదేవతలం కర్పించిన, నా మృత్పిండంబులన్నపిండంబులయ్యె. అంతనతని పితృదేవతలతనికిఁ బ్రత్యక్షంబై యాపిండంబులం భుజియించి తృప్తినొంది.

తొలుతనాకు భ్రష్టుండా కపిలతీర్థంబునం గ్రుంక, నతండొనర్చియుండిన పాపంబులన్నియు నశించి పవిత్రుండై మరల బ్రహ్మత్వంబు నొందినకతంబున, నాతని పితృదేవతల కతండు భక్తిపూర్వకంబుగ నర్పించిన మృత్పిండంబులా తీర్థోదకప్రోక్షణచే నన్నపిండంబులై యతని పితృదేవతలకు భోజ్యంబులయ్యె మఱియును.

తొల్లి మాళవదేశంబున సకలవేదశాస్త్రపండితుండును, దేవబ్రాహ్మణపూజారతుండును, నగు నాత్మారాముండను విప్రోత్తముండు విహితధర్మజ్ఞుండై వర్తించుచుండె. కాలవశంబున నాభూసురుండు పిత్రార్జితధనంబంతయు నానాటం గోలుపడి యర్థహీనుండై దారిద్ర్యదుఃఖసాగరంబునం గ్రుంకి యందుండి వెలువడ మార్గంబుగానక తత్తఱపడుచు, దారాపుత్రాదులం బాసి, యుదరపోషణార్థంబు దేశసంచారంబు సేయం దొడంగి, గృహంబు వెల్వడి యనేకవత్సరంబులు భరతఖండంబంతయుఁ గ్రుమ్మరి, యెట్టకేలకు శేషాచలప్రాంతంబునఁ జేరి, యందుం గపిలతీర్థంబున స్నానసంధ్యాద్యనుష్ఠానంబులం దీర్చుకొని తత్తీర్థంబు కడనుండు కపిలేశ్వరసాన్నిధ్యంబుం జేరి, నిర్మలచిత్తుండై భక్తిపూర్వకంబుగ నమ్మహాదేవుం గని సేవించి, విపినముం దోకమార్గంబుఁ బట్టిచనుచుండ, దన్మార్గసమీపంబుననుండు నొక గుహామధ్యంబున ధ్యానయోగగరిష్ఠుండయి యుండు సనత్కుమారుం గాంచి, యమ్మునీంద్రునకు సాష్టాంగదండప్రణామంబు లాచరించి నిలిచి ముకుళితహస్తుండై యిట్లనియె.

మహాత్మా! ఏను మాళవదేశవిప్రుండ. నేను దేవభూసురపూజలొనర్చుచు దానధర్మంబులం జేయుచు జీవహింసాదిపాతకంబుల కెడమీయక పరోపకారశీలుండై వర్తించుచుండియుఁ, గాలవశంబున ధనహీనుండై, దారిద్ర్యంబు నొంది, దారాపుత్రాదుల రక్షింపనశక్తుండై చింతాభరంబున దేశసంచారంబొనర్చుచున్నాఁడ. కాన, నాయందుఁ గరుణించి నాదారిద్ర్యంబు దొలంగునుపాయంబాన తీయవలయునని

యనేకవిధంబుల నాసంయమింద్రుఁ బ్రార్థించిన, నమ్మునిపుంగవుండు ద యార్ద్రచిత్తుండై యావిప్రునకిట్లనియె.

భూసురవర్యా! నీవు పూర్వజన్మంబున మదాంధుండవై యార్యులహసించుచు, లోభుండవై దానంబులకడ్డుసేయుచు, నాచారహీనుండవై యెల్లరయెడలంగుడుచుచు, దేవబ్రాహ్మణగురుభక్తిలేకయుండినందున, నాపాపపుంజంబెల్ల నీజన్మంబున దారిద్ర్యరూపంబున నీవనుభవించవలసివచ్చె. నీవిప్పుడు సమస్తపాపక్షయకరంబగు కపిలతీర్థంబున మునింగినకతంబునఁ, దొలిపుట్టువుననీవొనర్చిన పాపచయంబెల్ల నిర్మూలంబయ్యెఁగాన, నీవిక దేశాటనంబుమాని స్వస్థలంబుంజేరి దారాపుత్రాదులంగూడిన సమస్తైశ్వర్యయుతుండవై సుఖించుచుందువని యమ్మునీంద్రుండానతిచ్చె.

అంత నావిప్రుండు సంతోషభరితుండై దేశసంచారంబుమాని స్వస్థలంబుంజేరి దారాపుత్రాదులంగూడి సర్వసంపదలువొంది చిరకాలంబు సుఖించుచుండె.

కపిలతీర్థమాహాత్మ్యము

సమాప్తము

వచనకావ్యము
8-18

